వాడ వాడల వెలిసిన గణపయ్య..



ఇంద్రానగర్ ఏర్పాటు చేసిన భారీ గణపయ్య పూజలో పాల్గొన్న ఎంపీ రంజిత్‌రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : భక్తి శ్రద్ధలతో పాటు యువత జోష్‌గా పూజలు చేసే పండుగ వినాయక చవితి రానే వచ్చేసింది. వినాయక ఉత్సవాలు ప్రారంభం కావడంతో వాడ వాడల బొజ్జ గణపయ్యలు దర్శనమిస్తున్నారు. యువత వినాయకుడికి పూజలు చేస్తూ భక్తిలోనూ జోష్‌ను వెతుక్కుంటూ గణపయ్య దీవెనలు అందుకుంటున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం వారి కార్యాలయాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, ఉదయం, సాయంత్రం వేళ్లల్లో గణనాథుడికి పూజలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడికి జిల్లా కలెక్టర్ నిఖిల ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని ఇంద్రానగర్‌లో ఏర్పాటు చేసిన భారీ గణపయ్యకు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పూజలు చేశారు. స్థానిక శాసన సభ్యులు మెతుకు ఆనంద్ పట్టణంలోని పలు వినాయక మండపాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వాడ వాడలా గణపయ్య భక్తి పాటలు, కోళాటాలతో భక్తిమయంగా మారింది.

కలెక్టర్ కార్యాలయంలో గణపయ్యకు పూజలు చేస్తున్న కలెక్టర్ నిఖిల

వినాయకుడి విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పోచారం మున్సిపల్‌లో బుధవారం పర్యటించి పలుచోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద జరిగిన విగ్రహ ప్రతిష్ట పూజోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పోచారం మున్సిపాల్టిలోని అన్నోజిగూడలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, చింతల రాజశేఖర్, బాలగోని వెంకటేశ్ గౌడ్, మెట్టు బాల్ రెడ్డి, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, టీఆర్ఎస్ నాయకులు నర్రి కాశయ్య, బోయపల్లి సత్తిరెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి, వినయ్ రెడ్డి, గోవింద్ నాయక్, జితేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహ ప్రతిష్టపాన పూజ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తదితరులు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

గ్రంథాలయ అభివృద్ధిపై అదరనపు కలెక్టర్ సమీక్ష

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, సంస్థ చైర్మెన్ కప్పాటి పాండురంగారెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో గ్రంథాలయ సేవలు జిల్లాలోని అన్ని గ్రామాల్లో అందించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. అనంతరం అధనపు కలెక్టర్‌ను సంస్థ తరపున సన్మానించి పుస్తకం బహుకరించారు. ఈసమావేశంలో సంస్థ కార్యదర్శి ఎం.మనోజ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, లైబ్రేరియన్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

జిల్లా అధనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను సన్మానిస్తున్న సంస్థ చైర్మెన్

ఆస్తులు ఘనం ఆదాయం అంతంత మాత్రం

- అగ్గువ అద్దెలతో కాలం వెళ్లదీత
- కొత్త పోస్టులు భర్తీ శూన్యం
- రెగ్యులర్ ఉద్యోగులు 27 మంది మాత్రమే
- ఇదీ డీసీఎంఎస్ దుస్థితి

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పరిస్థితి రోజు రోజుకు క్షీణిస్తోంది. ఒకప్పుడు దేదిప్యమానంలా వెలుగొందిన డీసీఎంఎస్ ఇప్పుడు నష్టాల బాటలో నడుస్తోంది. అందుకు పాలక వర్గాలు అనుసరిస్తున్న తీరు, ఉద్యోగుల ఉదాసీనత కారణమని విమర్శలు వస్తున్నాయి. సుమారు పదేండ్లుగా పెద్దగా రాబడి చేకూరక సంస్థకు చెందిన దుకాణ సముదాయాల అద్దెలతో కాలం గడుపుతున్నారు. అదీ మార్కెట్ విలువ కంటే నాలుగింతల తక్కువ అద్దె వసూలు చేస్తుండటం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వ సహకారంతో రైతుల వద్ద నుంచి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, వారికి ఎరువులు, విత్తనాల సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో డీసీఎంఎస్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆరంభంలో సంస్థ లాభాల బాటలో నడిచింది. ఉమ్మడి జిల్లా పరిధిలో తాండూరు, వికారాబాద్, పరిగి, చేవెళ్ల, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మేడ్చల్ బ్రాంచీలలో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సభ్యులుగా ఉన్న రైతులు పీఏసీఎస్‌ల ద్వారా డీసీఎంఎస్ డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ఈ డైరెక్టర్లంతా కలిసి చైర్మన్‌ను ఎన్నుకుని పాలకవర్గం ఏర్పాటు చేసుకుంటారు. జిల్లాకు బిజినెస్ మేనేజరు, ప్రతి బ్రాంచికి మేనేజరు, సేల్స్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. గతంలో ఆసీఫ్‌నగర్‌లో సంస్థ హెడ్ ఆఫీసు నిర్వహించారు. మార్క్‌ఫెడ్ సూచన మేరకు కందులు, మినుములు, పెసలు, సోయా, సివిల్ సప్లై సూచన మేరకు వరి ధాన్యం కొనుగోలు చేయడం డీసీఎంఎస్ బాధ్యత. ఈ కొనుగోళ్ల ద్వారా వచ్చిన ఆదాయంలో రెండు శాతం కమీషన్‌ను ప్రభుత్వం ఈ సంస్థకు చెల్లిస్తుంది. గడచిన మూడేండ్లుగా వివిధ ఉత్పత్తులపై కమీషన్లు అందక సంస్థకు ఇబ్బంది పడుతోంది. ప్రభుత్వం నుంచి సుమారు 3 కోట్ల రూపాయల వరకు కమీషన్లు డీసీఎంఎస్‌కు రావాల్సి ఉన్నది. దశలవారీగా చెల్లిస్తున్నా సకాలంలో అందనందున సంస్థకు నష్టం వాటిల్లుతోంది. ఈ కొనుగోలు ద్వారా రెండు మూడేండ్లు షార్టేజ్ ఏర్పడి కోటి రూపాయల వరకు సంస్థకు నష్టం జరిగింది. ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ ఆస్తుల విలువ సుమారు 200 కోట్ల వరకు ఉంటుంది. ప్రతి బ్రాంచిలో రూ.40 నుంచి 50 కోట్ల విలువైన భూములు, దుకాణాలు, మిల్లులు ఉన్నాయి. ఒక్క తాండూరులోనే రూ.50 కోట్ల విలువైన ఆస్తులు ఉండటం గమనార్హం. అయితే, జిల్లాలోని వివిధ బ్రాంచిలలో దుకాణాల అద్దె చాలా తక్కువగా ఉండటం గమనార్హం. మార్కెట్ కంటే ఐదింతలు తక్కువ అద్దెలు వసూలు చేయడం ఈ సంస్థకే సాధ్యం. అది కూడా ప్రతినెలా అద్దెలు వసూలు చేయడంలో సిబ్బందికి బద్ధకమని విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో మార్కెట్ విలువ ప్రకారం ప్రతియేటా అద్దెల ద్వారా కనీసం రూ.1.50 కోట్లు వసూలు కావాలి. కానీ ప్రస్తుతం రూ.90 లక్షలు మించడం లేదు. తాండూరులో దాల్‌మిల్లు నాలుగేండ్లుగా మూత పడింది. మేడ్చల్, తాండూరు, పరిగిలో రైస్‌మిల్లుల ద్వారా కాస్త ఆదాయం సమకూరుతోంది. ఈ మూడు మిల్లుల ద్వారా రూ.30 లక్షల వరకు రాబడి చేకూరుతోంది. అయితే, ప్రతియేటా సంస్థ ఉద్యోగుల వేతనాలు, పాలకవర్గం, ఇతరత్రా ఖర్చులే కోట్ట్టిన్నర రూపాయల వరకు ఉంటుందని అంచనా. అంటే వస్తున్న రాబడి ద్వారా మిగులు లేకపోవడం గమనార్హం. సంస్థ ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల రాబడి సరిగ్గా లేదని విమర్శలు వస్తున్నాయి. సంస్థ నష్టాల నుంచి గట్టెక్కించాలంటే ఆస్తులు అమ్మాల్సిన పరిస్థితి దాపురించింది. గతంలో ఆసీఫ్‌నగర్‌లోని ఆస్తులను అమ్ముకుని అప్పులు కట్టారు. ప్రస్తుతం 27 మంది రెగ్యులర్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారిలో ఇద్దరు పదవి విమరణ పొందే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితి పెంచడంతో ఇద్దరు ఉద్యోగులకు అదనంగా పెన్షన్ చెల్లిస్తున్నారు. గతంలో అడ్డగోలుగా జరిపిన పదోన్నతుల వల్ల ఉద్యోగులు కొనుగోలు సెంటర్లలో పని చేసేందుకు నిరాకరిస్తున్నారని తెలుస్తున్నది. పదేండ్ల క్రితం సేల్స్ ఉద్యోగులకు ఏకంగా మేనేజర్లుగా పదోన్నతి కల్పించారు. వారిని అకౌంటెంట్స్‌గా నియమించకుండా ఈ ప్రక్రియ చేపట్టారని ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడూ పదోన్నతుల కోసం కొంతమంది పైరవీలు చేస్తున్నారు.

ఆమనగల్లులో సెంట్రల్ లైటింగ్‌పై రగడ

- బిజెపి టిఆర్ఎస్ మధ్య పోటా పోటీగా నిరసన
- రాజీవ్ చౌరస్తాలో ఎదురెదురుగా దూసుకువచ్చిన ఇరువురులు
- సిఐ జోక్యంతో సద్దుమణిగిన ఆందోళన
- పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై మరొకరు ఫిర్యాదులు

ఆంధోళనకారులకు సర్ది చెబుతున్న సిఐ జాల ఉపేందర్

బాహాబాహీకి తలపడిన టిఆర్ఎస్, బిజేపి శ్రేణులు

ఆమనగల్లు, సెప్టెంబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ టిఆర్ఎస్, బిజేపి పార్టీల మధ్య ఆంధోళనకు దారి తీసింది. బుధవారం జాతీయ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి సమక్షంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ తన పాలకవర్గంతో కలిసి కొబ్బరికాయలు కొట్టి లైట్లను పరిశీలించారు. దీంతో సోషల్ మీడియాలో ఆమనగల్లు సెంట్రల్ లైటింగ్ వైరల్‌గా మారింది. బిజేపి తీరును తప్పుపడుతూ ప్రోటాకాల్‌కు విరుద్ధంగా మున్సిపాలిటీ వ్యవహరించిందని ఆరోపిస్తూ గురువారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, మున్సిపాలిటీ పార్టీ కన్వినర్ పత్యనాయక్‌ల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ఎంపిటిసి దోనాదుల కుమార్, గుత్తి బాలస్వామి, వంకేశ్వరం భీమయ్య, టి.రామకృష్ణ, పూసలి భాస్కర్, గణేశ్‌నాయక్‌లతోపాటు పలువురు గులాబినేతలు, కార్యకర్తలు రాజీవ్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ఆంధోళనకు దిగి నిరసన చేపట్టారు. బిజేపికి, ఆచారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గంటపాటు ఆంధోళన నిర్వహించారు. ఎంతో విలువైన సెంట్రల్ లైటింగ్‌ను ప్రోటోకాల్ లేకుండా స్థానిక ఎమ్మెల్యే, ఎంపిపి, జడ్పిటిసిలకు సమాచారం లేకుండా ఏకపక్షంగా లైటింగ్‌ను హడావుడిగా ప్రారంభించడంపై మున్సిపాలిటీని ప్రశ్నిస్తూ తీవ్ర అభ్యంతరంతో టిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగారు. గంటపాటు టిఆర్ఎస్ శ్రేణులు రాజీవ్ చౌరస్థాలో ఎండలో బైఠాయించి బిజేపికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. అందులో భాగంగానే బిజేపి అధినేత తల్లోజు ఆచారి దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో ఉద్ధృక్తతకు దారి తీసింది. టిఆర్ఎస్ నిరసన, ఆచారి దిష్టి బొమ్మ దగ్ధం, అధినేతపై ఆరోపణల విషయం తెలుసుకున్న బిజేపి శ్రేణులు కోపాద్రిక్తులైన బిజేపి నాయకులు గోరటి నర్సింహ్మా, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ దుర్గయ్య, కౌన్సిలర్లు తల్లోజు విజయ్‌కృష్ణతో, శ్రీకాంత్‌సింగ్, చెన్నకేశవులు, పాటు పెద్ద సంఖ్యలో బిజేపి నాయకులు, కార్యకర్తలు రాజీవ్ చౌరస్తాకు టిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎదురుగా వచ్చారు. దీంతో చౌరస్తా కూడలలో ఎదురెదురుగా వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ ఒకరిపై ఒకరు దూసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. అక్కడే ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండి రెండు పక్షాలను వెనక్కి పంపేందేకు విశ్వ ప్రయత్నం చేశారు. ఒకానొక సంధర్భంలో ఇరువురులు తమ అధినేతలపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ గట్టి నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఒక్కసారిగా యుద్ధవాతావరణం నెలకొన్నది. ఇరుపక్షాలు బాహాబాహీకి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. అయినా శాంతించని టిఆర్ఎస్, బిజేపి శ్రేణులు అక్కడే బైఠాయించి ఆందోళనలను కొనసాగించారు. దీంతో రాజీవ్ చౌరస్తా ఒక్కసారిగా రణరంగాన్ని తలపించింది. పోటాపోటీ ఆరోపణలు, వ్యతిరేక నినాదాలతో రాజీవ్ కూడలి మారుమ్రోగింది. దీంతో ప్రజలు అయోమయానికి గురై రాజీవ్ కూడలిలో పెద్ద ఎత్తున పోగయ్యారు. సిఐ జాల ఉపేందర్ అక్కడికి చేరుకుని ఇరుపక్షాలను శాంతపరచాలని ప్రయత్నించారు. కొంతసేపటికి ఇరువురులను పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో రాజీవ్ కూడలి శాంతించింది. కాగా సెంట్రల్ లైటింగ్‌ను టెస్టింగ్ చేశామని ప్రారంభోత్సవం చేయలేదని బిజేపి వర్గం అంటుండగా, టిఆర్ఎస్ వర్గం దానిని ఖండించింది.

పేదలను ఆదుకుంటున్న సిఎం కెసిఆర్

-మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌లో ఆసరా పించన్లను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మనమందరం పద్ధతుగా నిలువాలి

మేడ్చల్, సెప్టెంబర్ 1. ప్రభాతవార్త : పేద ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సేవలు దేశానికి ఎంతో అవసరముందని, ఆయన సేవలను దేశప్రజలు సద్వినియోగం చేసుకునే సమయం దగ్గలోనె ఉందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. నూతనంగా మంజూరైనఆసరా పెంచన్లను గురువారం మేడ్చల్ మండలంలోని 757 మంది లబ్ధిదారులకు పట్టణంలోనిశ్రీ ఫంక్షన్ హాల్‌లో మంత్రి పంపిణీ చేశారు. అదే విదంగా మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో763 మంది లబ్ధిదారులకు, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో 57 మంది లబ్ధిదారులకు మంజూరైన పించన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లోమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగానిలిచాయని, దేశంలోని ఏ రాష్ట్రంలో కూడ ఇలాంఒటి పథకాలు లేవని దేశంలోని ఆయారాష్ట్ర ప్రజలు కొనియాడుతున్నారన్నారు, దేశంలోనె పలు రాష్ట్రాల్లో పేదల ఎదుర్కొంటున్నసమస్యలను చూసి తల్లడిల్లి ఎంతో మందికి చేయూతనిస్తున్న కేసీఆర్ త్వరలోనేకేంద్రంలో పాగ వేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పేదలను అన్నివిదాల ఆదుకుంటున్నారని గతంలో ఉన్న 36 లక్షల మందికి అందుతున్న ఆసరా పించన్లకుతోడు ప్రస్తుతం 57 సంవత్సరాలు నిండిన 10 లక్షల మందికి నూతన పించన్లను ప్రభుత్వం మంజూరి చేసిందని అన్నారు. దీంతో రాష్ట్రంలో నెలనెల 46 లక్షల మందికి ఆసరా పించన్లు అందుతున్నాయని తెలిపారు. పించన్లతో వచ్చే రూ 2 వేలతో వృద్ధులకువికలాంగులకు, వతంతువులకు, ఒంటరి మహిళలకు బరోస ఉంటుందని, ఈ డబ్బులు అందడంతో లబ్దిదారులు సంతోషంగా పదేండ్లు ఎక్కువ బతికే అవకాశం ఏర్పడిందనిఅన్నారు. ఇంత గొప్ప అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ మహత్ముడు, ఇలాంటి సీఎందొరికినందుకు మనం అదృష్టవంతులమన్నారు. ఆసరా పించన్లతో పాటు రైతుబందు, దళితబందు పథకాలు ఇవ్వడం మామూలు విషయం కాదని, పెద్ద సహసమని చెప్పారు.తెలంగాణ తెచ్చిన విదంగానె మన ముఖ్యమంత్రి అభివృద్ధి కూడ చేశారని అన్నారు.సౌమాన్యులు ఆడబిడ్డ పెండ్లి చేయాడానికి ఎంతో కష్టమని, పేదల కష్టాలు తెలిసినసీఎం కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా రూ 1 లక్ష అందించి మేన మామలాగ అదుకుంటున్నారని పేర్కొన్నారు. అన్నిరకాల ఆదుకుంటున్న మహనుబావుడు సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో దేశంలో గెలిచి కేంద్రంలో గెలిచి పాగ వేయాలని, రాష్ట్ర ప్రజలతో పాటు 26 రాష్ట్రాల ప్రజలకు గొప్ప పథకాలు అందించే విదంగా మనం చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా రైతుబందు అధ్యక్షుడునందారెడ్డి, మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి,మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్‌లు దీపిక నర్సింహారెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి,వైస్ చైర్మన్‌లు రమేష్, ప్రభాకర్, మేడ్చల్ వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు రణదీప్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నర్సింహారెడ్డి, భాగ్యరెడ్డి, టీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఆయా గ్రామాలసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపాలిటీల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగాయత్రి జూనియర్ కళాశాలకు నోటీసులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలొని శ్రీ గాయత్రి కళాశాలకు విద్యాశాఖ అధికారులు నోటీసులు జారిచేశారు.ఈ కళశాలలో గతంలో చదువుకున్న విద్యార్థికి తన సర్టిఫికేట్లు ఇవ్వమని శ్రీ గాయత్రి కళాశాల యజమాన్నాన్ని విద్యార్థి కోరగా డబ్బులు చేలిస్తేనే ఇస్తామనడంతో జక్కుల అంజిత్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటనలో జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాశాఖ అధికారి యంక్యా నాయక్ శ్రీ గాయత్రి కళాశాల యజమాన్యనికి ఆగస్టు 30న విద్యార్థి ఆత్మహత్య ఘటనపై పూర్తి వివరణ ఇవ్వాలని నోటీసులు జారి చేశారు.ఈ కళాశాలకు ఏలాంటి అనుమతులు లెవని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.

మన ఊరు-మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ నిఖిల

వికారాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశపు హాలులో మన ఊరు-మన బడి పనుల పురోగతిపై వివిధ ఇంజనీరింగ్ శాఖల ఏఈలు, డీఈలు, ఈఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరైన 38 పాఠశాలల్లో విద్యుత్, మైనర్, మేజర్ పనులతో పాటు పెయింటింగ్ పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 23 పాఠశాలల్లో అదనపు తరగతి గదల పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపట్టే ప్రహరీ గోడలు, మరుగు దొడ్ల పనులు చేపట్టి వెంటనే ప్రతిపాధనలు తయారు చేసి ఎఫ్‌టీఓ లు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ అశోక్‌కుమార్, డీఈఓ రేణుకాదేవి, ఇతర అధికారులు ఉన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

- సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ డిమాండ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 1, ప్రభాతవార్త మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయ సంఘాల నాయకులు నల్ల బ్యార్జీలు ధరించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిరసనలు తెలియజేశారు. గురువారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయ సంఘాల వారు వేరువేరుగా నల్ల బ్యార్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేసి సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యార్జీలు ధరించి విధులకు హాజరై ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లారు. పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర సంఘం ఆదేశమేరకు సెప్టెంబరు 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లాలోని 15మండలాల్లోని ఉపాధ్యాయులంతా పాఠశాలలకు నల్లబ్యార్జీలు ధరించి హాజరు కావటం జరిగిందన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న కంట్రిబ్యూటరీ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తీవ్రంగ నష్టపోతున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దు చేస్తూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియుటిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని మేడ్చల్ జిల్లా పిఆర్‌టియుటిఎస్ అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.శ్రీధర్, జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొని కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలిపి ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిప్రత్నా అందజేశారు. దీనిలో వారితో పాటు పలువురు ఉపాధ్యాయులు కూడ పాల్గొన్నారు.

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి .. జిల్లా జాక్టో ఆందోళన..నిరసనలు

1 సెప్టెంబరు 2004నుంచి ఉపాధ్యాయ, ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానాన్ని అమలు చేస్తున్నారని, 30 సంవత్సరాలు పైగా ప్రభుత్వంలో పనిచేసిన మాకు సిపిఎస్ విధానాన్ని అమలు చేయటం బాధాకరమన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు చేసే ఉపాధ్యాయ,ఉద్యోగులు ఉద్యోగ విరమణ సందర్భంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జాక్టో పక్షాన కోరుతున్నట్లు తెలిపారు. సిపిఎస్‌ను రద్దు కొరకు ఉపాధ్యాయ సంఘాలు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసినప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవరించటం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆ ప్రభుత్వాల స్పందించకపోవటం దారుణమన్నారు. మానవతా దృక్పథంతో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని జాక్టో పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో జాక్టో ఆధ్వర్యంలో నల్ల బ్యార్జీలు ధరించి నిరసనలు తెలిపినట్లు తెలిపారు. దీనిలో రాష్ట్ర అధ్యక్షులు సదానంద్‌గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, లక్ష్మణమూర్తి, గోపినాథ్, మల్లేశ్, సతీష్,పలువురు నాయకులు మండల,జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని జాక్టో నాయకులు అందజేశారు.

మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ముందు జిల్లా పిఆర్‌టియుటిఎస్ నాయకులు,టీచర్లు నల్లబ్యార్జీలు ధరించి నిరసనలు తెలిపిన దృశ్యం

జిల్లా జాక్టో ఉపాధ్యాయులు నిరసనలు తెలిపి జిల్లా అదనపు కలెక్టర్‌కు కలిసి వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయుల దృశ్యం

వీఆర్ఎలకు మద్దతుగా నాయీబ్రాహ్మణ సంఘం

మొయినాబాద్ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :
వీర్ఏలకు నాయిబ్రాహ్మణ సంఘం అండగా ఉంటుందని, వీర్ఏల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ది ఉన్నా వెంటనే వారి పేస్కేల్‌ను పెంచాలని యువ శక్తి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహ నాయి అన్నారు, బుదవారం వీర్ఏల 37వ రోజు నరవదిక దీక్షకు జిల్లా అధ్యక్షుడు నిర్సింహ మద్దతిచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు లేకుంటే ఈ రోజు రెవెన్యూ వ్యవస్థ అనేది చెప్పుకోవడానికి కూడ మిగిలేది కాదని అన్నారు, ఎన్నో సంవత్సరాలుగా, నాడు నిజామ్ కాలం నుండి నేడు టీఆర్ఎస్ ప్రభుత్వం వరకు వారు గ్రామాల్లో ఉండే ప్రభుత్వ భూములకు కావలి కాసారన్నారు, అలాంటి వారు ఇచ్చే జీతాలతో బ్రతుకుదేరువు బారమైతుందని, ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర సరకులకు, పెరిగిన ధరలకు అనుసందానంగా ఉద్యోగుల జీతాలు పెంచమనడం న్యాయమైన డిమాండ్ అన్నారు, దేశంలో రాష్ట్రంలో ఉన్నత వ్యాపారులకు రుణాలు మాఫీ చేస్తే రాని అడ్డంకులు ప్రభుత్వానికి వీఆర్ఎల పేస్కేల్ పెంచి, వారి ఆకలి తీర్చడానికి ఎందుకు అండకులు వస్తున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, వీఆర్ల నిరవదిక దీక్షకు రాష్ట్ర నాయిబ్రాహ్మణ యువశక్తి అండగా నిలుస్తుందన్నారు, వీఆర్ఏల దీక్షకు మద్దతుగా తన వంతు సహాయంగా 25కేజిల బియ్యం అందజేసారు, ఈ కార్యక్రమంలో యువశక్తి రంగారెడ్డి జిల్లా నాయకులు నర్సింహ నాయి, వీఆర్ఏలు పాల్గొన్నారు,

సిపిఎస్ విధానం రద్దు చేయాలి

-టిఎస్‌సిపిఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దర్శన్ గౌడ్,

చేవెళ్ల సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :
సిపిఎస్ విధానం రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అములు చేయాలని, ప్రతి ఉద్యోగుల బాధ్యత ప్రభుత్వామే బాధ్యతగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం మాట్లాడుతూ రాజస్థాన్, చతీస్‌గడ్, జార్ఖండ్ రాష్ట్రా ప్రభుత్వాల మాదిరిగానే పాత పెన్షన్ విధానం అమలుపరిచి ఇతర రాష్ట్రల వారికి మార్గదర్శకంగా ఉంటుందని టిఎస్‌సిపిఎస్‌ఈయూ డిమాండ్ చేశారు, రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షుడు దర్శన్ గౌడ్ మాట్లాడుతూ పాత పిన్షన్ విధానం అమలు పరచడానికి రాజకీయ నిర్ణయం తీసుకోవాలని కోరారు, ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎప్పటికే సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యూటీ, ఫ్యామీలి పెన్షన్ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలచారని, ఇక మిగిలింది సర్వీస్ పెన్షన్ మాత్రమే ఉందని తెలిపారు, సర్వీస్ పెన్షన్ మంజురుచేసి మన రాష్ట్రంలో ఒక లక్ష డెబై ఎనిమిది వేల ఉద్యోగ ఉపాదాయులకు సామాజిక భద్రత కోసం సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని రాజాస్థాన్, జార్ఖండ్, చతీస్‌గడ్ రాష్ట్రాల మాదిరిగానే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు, ప్రభుత్వం సినిఎస్ విధానం రద్దుచేస్తే ఉద్యోగుల కోరకు షేర్ మార్కెట్‌కు ప్రతి సంవత్సరం చెల్లించే దాదాపు వెయ్యి కోట్లు మిగలడంతో పాటు ఈ డబ్బులను ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు వాడుకోవచ్చని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

గౌడవెల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నేతలు

మేడ్చల్, సెప్టెంబర్ 1. ప్రభాతవార్త ః
పేదలను ఆదుకునేందుకు గాను 57 సంవత్సరాలునిండిన వారికి ఆసరా పించన్లను ఇస్తున్నందుకు గాను మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిగ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పేద ప్రజలంతా సంతోషంగా ఉండాలనె ఉద్దేశ్యంతో సీఎం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా మేడ్చల్ మాజి ఎంపిపి పద్మజగన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమ్మ, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, వార్డు సభ్యులు జ్యోతిరెడ్డి, సందానంద్ గౌడ్,సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్, బాబు యాదవ్, గణేశ్ యాదవ్, కొమ్మురాజు, విష్ణు, సంతోష, నాయకులు శ్రీనివాస్ రాజు, సింహల్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి అన్నదానం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:
గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘట్‌కేసర్‌లో గురువారం నిర్వహకులు అన్నదానం చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆర్‌కే శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డితో పాటు కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి-అశ్వినీ దంపతులు విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్‌కే యూత్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేయగా ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, చిల్కూరి హేమలత గోపాల్‌రెడ్డి, షేక్ జహంగీర్, బండారి వసంత, బేతాల నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్ ఎం.వెంకటేశ్, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, సొసైటీ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బర్ల హరిశంకర్, పల్లె విజయ్, లింగస్వామి, యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి అన్నదానం చేయగా ప్రారంభిస్తున్న సిఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి

గణపయ్యకు పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌లో

మేడ్చల్, సెప్టెంబర్ 1. ప్రభాతవార్త ః వినాయక మండపాల వద్ద కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిగురువారం ప్రత్యేక పూజలు నిర్వయించారు. ఆసరా పించన్ల పంపిణీ చేయడానికి విచ్చేసిన మంత్రి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో పలు వినాయక మండలాల వద్దకువెళ్లి గణపయ్యను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, వినాయక మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో వినాయకచవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో విఘ్నేశ్వరస్వామిని అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య ప్రతిష్టించారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో యువజన, కాలనీ, కుల సంఘాల ఆధ్వర్యంలో గణనాధున్ని ప్రతిష్టించి పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో విఘ్నేశ్వరస్వామికి పూలు, పండ్లు, పూజా పత్రి, నైవేధ్యం సమర్పించి పూజలు చేశారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, ఘణాపూర్, మర్రిపల్లిగూడ, వెంకటాపూర్, చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, మక్తా, ఫకీర్‌టెక్యా తదితర కాలనీల్లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఆవరణలో ఆర్‌కే శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేశునికి కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అర్చకులు రాధాకృష్ణశర్మ ఆశీర్వచణాలు అందించగా నిర్వహకులు మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులను సన్మానించారు. ప్రతి యేటా వినాయకచవితికి మంత్రి మల్లారెడ్డి ఇక్కడికి వచ్చి విఘ్నేశ్వరునికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అనంతరం ఎస్ఆర్ యూత్, బాలాజీనగర్ యూనివర్సల్ యూత్‌ల వద్ద మంత్రి పూజలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీలు బండారి దాసుగౌడ్, బండారి శ్రీనివాసుగౌడ్, జిల్లా రైతబంధుసమితి సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, బండారి వసంత శ్రీనివాస్‌గౌడ్, బేతాల నర్సింగ్‌రావు, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ సర్పంచ్ మందడి సురేందర్‌రెడ్డి, మాజీఎంపీటీసీ మేకల నర్సింగ్‌రావు, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచులు రాజబోయిన యాదగిరియాదవ్, దర్గ దయాకర్‌రెడ్డి, కొత్త రవిగౌడ్, ఎంపాల సుధాకర్‌రెడ్డి, ఆర్‌బీఎస్ సమన్వయకర్త కందకట్ల పద్మారెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, డి.పద్మరాజాచారీ, రాంపల్లి జగదీష్‌గౌడ్, కొత్తకొండ వెంకటేశ్, నాయకులు బర్ల హరిశంకర్, , బద్దం జగన్మోహన్‌రెడ్డి, పల్లె విజయ్‌గౌడ్, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండి.సిరాజ్, ఆర్‌కే శి వాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలో వినాయకులను దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ మున్సిపల్ వద్ద ఆర్‌కే శివాజీ యూత్ గణేశుని పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బుక్క శ్రీధర్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి సబితారెడ్డి

బుక్క శ్రీధర్ బౌతికాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి

బుక్క శ్రీధర్ అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు, అభిమానులు

మహేశ్వరం,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :
మహేశ్వరం టీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బుక్క శ్రీధర్ హఠాత్తుగా మరణించారు. ఆయన మరణవార్తతో మహేశ్వరం మండలంతో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లోని టీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా ఆందోళనకు గురవయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా మహేశ్వరం, తుక్కుగూడ ప్రాంతాల్లోని టీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు టీఆర్ఎస్ పార్టీలో ఎప్పటికప్పుడు వార్తలు సేకరిస్తూ సోషల్ మీడియాలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు చేరవేయడంలో ముందుండే శ్రీధర్ అకాల మృతితో టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో విషాదచాయాలు అలుముకున్నాయి. ఆయన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆయన మరణవార్త తెలిసి కన్నీటిపర్వాతమయ్యారు. ఆయన మరణించిన విషయం తెలుసుకుని టీఆర్ఎస్ శ్రేణులు ఆయన నివాసమైన మంఖాల్‌కు చేరుకున్నారు. జిల్లా మంత్రి, స్థానిక శాసన సభ్యురాలైన పి.సబితాఇంద్రారెడ్డి, ఆమె కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిలు ఆయన భౌతికాయని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మాజీ శాసన సభ్యుడు తీగల కృష్ణారెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి భౌతికాయన్ని సందర్శించి పూలమాలలతో నివాళుర్పించారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... బుక్క శ్రీధర్ అకాల మరణం టీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీధర్ అందించిన సేవలు పార్టీకి ఎంతో గొప్పవని తెలిపారు. అతిచిన్న వయస్సులోనే మరణించడం చాలా బాధాకరమన్నారు. ఈ దుఖసమయంలో శ్రీధర్ కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పారు. బుక్క శ్రీధర్ అంత్యక్రియాలకు మహేశ్వరం మండల టీఆర్ఎస్ అధ్యక్షులు అంగోత్ రాజునాయక్, మహేశ్వరం నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చంద్రయ్య, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కూన యాదయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచులు, అభిమానులు, ఆయా సంఘాల నాయకులు భారీ ఎత్తున్న తరలివచ్చి ఆయన అంతిమాయాత్రలో పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన వీరయ్యకు సన్మానం

పిటిఎఫ్ అటెండర్ వీరయ్య పదవీవిరమణ చేయటంతో సన్మానించిన ప్రజాప్రతినిధులు, ఎంఇఓ హెచ్ఎం,ఉపాధ్యాయులు

శామీర్‌పేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త
తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 35ఏళ్ల పాటు అటెండర్‌గా (పిటిఎఫ్) అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహించి సేవలు అందించి పదవీ విరమణ చేసిన సి.వీరయ్య దంపతులను పలువురు ప్రజాప్రతినిధులు, ఎంఇఓ,హెచ్ఎం ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూంకుంటలో ఆయన పదవీ విరమణ సందర్భంగ అభినందన సభ జరిగింది. అయితే పిటిఎఫ్‌గా 35ఏళ్ల పాటు పని చేసినప్పటికీ ప్రభుత్వం ఆయనను రెగ్యులరైజ్డ్ చేయకపోవటంతో దాతలు, ప్రజాప్రతినిధలు ఆర్థికంగా పలువురు చేయూత నందించి సేవలను గుర్తించి ఆదుకోవటానికి ముందుకు వచ్చారు. అయితే వీరయ్య సేవలను గుర్తించి 1వ వార్డు కౌన్సిలర్ ఆర్ పూజ భరత్‌సింగ్ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. 5వ వార్డు కౌన్సిలర్ రాజుయాదవ్ 5వేల రూపాయలు, కోఆప్షన్‌సభ్యులు ఎస్.శ్రీధర్‌రెడ్డి 10వేల రూపాయలు, 3వ వార్డు కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి 5వేల రూపాయలు, 4వ వార్డు కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి 5వేల రూపాయలు, టిఆర్ఎస్ నాయకులు ప్రణయ్ 5వేల రూపాయలు, 2007-2008బ్యాచ్ విద్యార్థులు రఘు వారి మిత్రబృందం వారు 9వేల రూపాయలు, ఉపాధ్యాయ బృందం 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆయన సేవలను గుర్తించారు. అదే విధంగ గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు కూడ తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. పదవీవిరమణ చేసిన వీరయ్యను పలువురు అభినందించి గుర్తించటం విశేషంగ చెప్పవచ్చు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఎంఇఓ వసంతకుమారి, ప్రజాప్రతినిధులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

విద్యార్థులకు టైలు, బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ

విద్యార్థులకు టైస్,బెల్టులు అందజేసిన గజ్వెల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గోను మహేందర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర జంగయ్యయాదవ్, తదితరులు

శామీర్‌పేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త
కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టైస్, బెల్టులు,ఐడి కార్డులను గజ్వెల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గోనె మహేందర్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర జంగయ్యయాదవ్ పాల్గొని ఆయనతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదవాలని వచ్చె ఏడాదిలో విద్యార్థులకు నోట్‌బుక్స్ కూడ అందజేస్తానని గోనె మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, పలువురు నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

..డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు కేటాయించిన స్థలం కబ్జా..?

కేశవరంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు కేటాయించిన స్థలం కబ్జా అవుతుందని, సిఎం కెసిఆర్ విచ్చేసి2017లో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం జరిగిందని అయితే ఆ స్థలం కబ్జాలు అవుతున్నట్లు, అధికార టిఆర్ఎస్ పార్టీ వారు కబ్జాలు చేస్తున్నట్లు తెలుస్తుందని వెంటనే విచారణ జరిపి కబ్జాను నివారించకుంటే ఆందోళన, ధర్నాలు చేస్తామని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర జంగయ్యయాదవ్ స్పష్టం చేశారు. కేశవరం గ్రామాన్ని సందర్శించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు అసంపూర్తిలో వదిలేసిన వాటిని కబ్జాలు జరుగుతున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కూడ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

శామీర్‌పేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త
జగ్గంగూడ గ్రామానికి చెందిన వనందాసు బాలయ్యగౌడ్ అనారోగ్యంతో ఉండి మృతి చెందటంతో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థికంగా సహాయం చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని బాధిత కుటుంబాన్ని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర జంగయ్యయాదవ్ తరపున ఆర్థిక సహాయంను జగ్గంగూడ గ్రామ మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డిలు పాల్గొని బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి సానుబూతిని తెలియజేశారు. అదే విధంగ వార్డు మెంబర్ విష్ణురెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చెవ్వ రవీందర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో తోటకూర జంగయ్యయాదవ్ ఆర్థిక సహాయం అందించినట్లు మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు వీరారెడ్డి,నర్సింలుగౌడ్,ప్రవీణ్, రమేశ్, దిలీప్, పాల్గొన్నారు.

ఘనంగా గణపతిపూజ..పాల్గొన్న హరివర్ధన్‌రెడ్డి

ఘణాపూర్‌లో వినాయకపూజలో పాల్గొన్న హరివర్ధన్‌రెడ్డి, మహేశ్‌గౌడ్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్, లింగాపూర్ గ్రామాల్లో జరిగిన వినాయకపూజలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. వినాయకచవితి సందర్భంగా ఘణాపూర్‌లోని నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి ఆయన ప్రత్యేక పూజలు చేయగా యూత్ సభ్యులు సన్మానించారు. అనంతరం లింగాపూర్‌లో ఆయన విఘ్నేశ్వరస్వామికి పూజలు చేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు వేముల మమతా, నానావత్ రూప్‌సింగ్ నాయక్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, వార్డుసభ్యులు చిలుగూరి భాస్కర్, వేముల శోభ, టిఎస్ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల గోవర్ధన్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, మాజీ అధ్యక్షులు వేముల శంకర్‌గౌడ్, నేతాజీ యూత్ అధ్యక్షులు వేముల అభిషేక్‌గౌడ్, నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి : రాజశేఖర్

పెద్దేముల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని మండల పిఆర్‌టియు అధ్యక్షుడు బి.రాజశేఖర్, ప్రధానకార్యదర్శి పి.నవీన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సెప్టెంబరు 1 నాడు పెన్షన్ విద్రోహ దినంగా గురువారం అన్ని పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. భోజన విరామ సమయంలో డిమాండ్లతో కూడిన మెమోరండంను పెద్దేముల్ తహసిల్దార్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర భాధ్యులు ద్యావరి నరేందర్‌రెడ్డి, అక్కమహదేవి, విజయలక్ష్మి,జిల్లా భాధ్యులు వెంకట్‌రెడ్డి, విజయానంద్, బందెప్ప,పైముదాబేగం, ఆంజనేయులు, గోపికృష్ణ, రాధ, కందనెల్లి జిహెచ్ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు పండుగలను సంబురంగా జరుపుకొండి

నాగారం సెప్టెంబర్1,ప్రభాతవార్త : మనం పండగల సీజన్‌లోకి ప్రవేశించడం వలన,సెప్టెంబర్ 7 వరకు అమేజాన్ పై సూపర్ వేల్యూ డేస్ జరుగుతున్న సమయంలో సౌకర్యవంతమైన డెలివరీ సమయాలతో ఇష్టపడి కిరాణా సరుకులు కోసం ఆన్‌లైన్ షాపింగ్‌లో సంబరాలలో నిమగ్నమవండి. కస్టమర్స్ కిరాణా అవసరాలుపై 45శాతం తగ్గింపును ఆనందించవచ్చు దావత్, క్యాడ్‌బరీ,టాటా నెస్లే వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ నుండి గొప్ప ధరలు తాజా ఆఫర్స్‌ను ఒకే ఆన్ లైన్ వేదిక నుండి సౌకర్యవంతమైన డెలివరీ ఆప్షన్స్‌లో పొందవచ్చు అమేజాన్‌లో సెప్టెంబర్ 8వరకు ప్రత్యేకంగా తయారు చేయబడిన ఉత్పత్తులతో పండుగను జరుపుకోవడానికి సిద్ధంగా ఉండండడని వెల్లడించింది.

ఓటరు జాబితాకు, ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలి

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 1, ప్రభాతవార్త
ప్రభుత్వ సూచనల ప్రకారం ఓటరు జాబితాకు ఆధార్ అనుసంధానం ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా వేగవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఈ విషయంపై జిల్లాలోని ఎలక్ట్రోరియల్ రిటర్నింగ్ అధికారులు (ఈఆర్ఓలు, మండలాల తహసీల్దార్‌లు, బూత్‌లెవల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఓటరు జాబితాకు ఆధార్‌ను అనుసంధానం చేసే ప్రక్రియను వేగ వంతం చేసి పూర్తి చేయాలన్నారు. బూత్‌లెవల్ అధికారులు (బిఎల్ఓలు) ఇంటింటికి తిరిగి అనుసంధాన ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. దీనికి సంబంధించి ఎప్పటికపుడు సంబంధిత అధికారులు తెలుసుకుంటూ ఉండాలని నర్సింహ్మారెడ్డి సూచించారు. అదే విధంగ 6-భి పారాలలో ధరఖాస్తులు ఆధార్‌ను తప్పని సరిగ అనుసంధానం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా కలెక్టరేట్ ఎ

వాడవాడల పూజలందుకుంటున్న గణనాథులు



వినాయకుని పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్,తదితరులు

కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటి సభ్యులతో వినాయక ప్రత్యేక పూజల్లో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పద్మశ్రీ,

షాబాద్‌లో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న యువకులు

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి సెప్టెంబర్1,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ఎస్సీ కాలనీ ఒకటవ వార్డులో ప్రతిష్టించిన మట్టి గణపతిని టిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మట్టి వినాయకుని ప్రతిష్టంచిన యువకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబాజీ,ప్రకాష్ గౌడ్, విష్ణు,బొల్లు వెంకటయ్య, జగన్, రాజశేఖర్, శ్రీకాంత్, శంకర్,విజయ్,రవి,వినోద్,అరుణ్,బాలు రాజు, పరందములు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో

కడ్తాల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకోని కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పండుగ సందర్భంగా మండపాలను సర్వసుందరంగా తీర్చిదిద్దారు, విద్యుత్ వెలుగులు మామిడి తోరణాలతో నిర్వాహకులు చుడ ముచ్చటగా అలంకరించారు, మైసిగండి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పటు చేసిన వినాయకుడికి టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు, తహాసీల్దార్ జ్యోతి కుటుంబ సభ్యులు, సర్పంచ్ తులసీరామ్‌నాయక్ కుటుంబ సభ్యులు, దుద్యానాయక్ కుటుంట సభ్యులు, జోహార్ లాల్ కుటుంబ సభ్యులు, యువజన సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాలు కురువలన్ని పాడి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సుఖ సంతోషాలతో విరజిల్లాలని గణనాథుడిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా షాబాద్ మండలంలో వాడవాడల్లో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నాలు తొలగించాలంటూ షాబాద్, తాళ్లపల్లి, ముద్దెంగూడ, బొబ్బిలిగామ, గొళ్లూర్‌గూడ, కొమరబండ, హైతాబాద్, బోడంపహాడ్, మన్మర్రి, సర్దార్‌నగర్, సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ, నాగర్‌కుంట తదితర గ్రామాల్లోని యువకులు బుధవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

యాచారం మండలంలో

యాచారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : వినాయక ఉత్సవాల ద్వారా దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సమాజంలో ఐక్యతను చాటుతుందని నల్లవెల్లి సర్పంచ్ రాజు తెలిపారు. మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో ఓం యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి. నల్లవెల్లి గ్రామ సర్పంచ్ దేరంగుల రాజు పాల్గొని గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మారుతున్న కాలానికతీతంగా కులమతాలకతీతంగా వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. వినాయక ఉత్సవాలతో సమాజంలో అన్ని వర్గాల వారికి ఈ సందర్భంగా ఉపాధి కల్పనగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓం యూత్ నాయకులు, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, గ్రామస్తులు, భక్తులు, భజన సంఘాల వారు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తూర్‌లో

కొత్తూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : భారతదేశంలో నిర్వహించుకునే మొట్టమొదటి పండుగ వినాయక చవితి. వినాయక చవితి వచ్చిందంటే చాలు పసి పిల్లలతో సహా యువకులు అందరూ ఒకటై ఒక యూత్‌గా ఏర్పడి ప్రతి గల్లీలోనూ గణపతి మండపాలు ఏర్పాటు చేసి నిష్టగా నవరాత్రులు ఘనంగా పూజలు నిర్వహిస్తారు. దీంతో కాలనీలో ఉండే వారందరూ కులమతాలకతీతంగా వినాయక చవితి పండుగను భక్తితో ఘనంగా నిర్వహించుకుంటారు. 9రోజులు నిష్టగా పూజించడం వల్ల యువకుల్లో ఐక్యమత్యంతో పాటు ప్రేమ ఆప్యాయతలు పెంపొందించుకోవడానికి దోహదపడుతుంది. బుధవారం వినాయక చవితి సందర్భంగా కొత్తూర్ పురపాలికలోని ప్రతివాడలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో కొన్నిచోట్ల మట్టితో తయారు చేసి గణపతిని ఏర్పాటు చేశారు. కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్‌తో పాటు పలువురు నాయకులు గ్రామ పెద్దలు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నేడు సమాజంలో సంప్రదాయినికి విరుద్ధంగా కెమికల్‌తో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజిస్తున్నారు. దీంతో విగ్రహాలు తీసుకెళ్లి గంగలో నిమజ్జనం చేసినప్పుడు నీళ్లు మొత్తం కూడా కాలుష్యంతో నిండిపోయి పర్యావరణం కలుషితంగా మారిపోతుంది. కావున మన సాంప్రదాయ ప్రకారం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి ఆ విగ్రహాని పూజిస్తే భక్తితో పాటు పర్యావరణాన్ని కాపాడిన వాళ్లమవుతామని తెలిపారు.ప్రతి ఒక్కరు కూడా మట్టి గణపతిని ప్రతిష్టించి వాటినే పూజించి నిమజ్జనం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జండగూడెం సుదర్శన్‌గౌడ్, ఎర్రవల్లి నాగరాజుచారి, యాదగిరిచారి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, జహంగీర్, మేకల రాఘవేందర్‌యాదవ్, భజన మండలి సభ్యులు, వివిధ మండపాల్లో ఏర్పాటు చేసిన యూత్ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నంలో

నల్లవెల్లిలో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, యూత్ సభ్యులు, గ్రామస్తులు

గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దుర్గయ్యపద్మ దపతులను సన్మానిస్తున్న చంద్రపూరి,లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షులు హనుమంతు యాదగిరి,కాలనీవాసులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని చంద్రపూరి.లక్ష్మి నాగర్ కాలనీలో ఘనంగా గణనాధుని నవరాత్రి ఉత్సవాలు జరిగియి.ఈ సందర్భంగా గత యుడాది గణనాధుని లడ్డు ప్రసాదం కోసుగోలు చేసిన దుర్గయ్యపద్మ దంపతులకు ఆ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంతు యాదగిరి, కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ గణనాధుని కృపవల్ల చంద్రపూరి, లక్ష్మి నాగర్ కాలని ప్రజలు సుఖసంతోశాలతో ఉండాలని ఆకాక్షించారు.కార్యక్రమంలో నల్లబోలు రవీందర్ రెడ్డి, మల్లికార్జున్,అబీలాష్ రెడ్డి,లింగస్వామి, నర్సింహ్మా, ఐలయ్య, బాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి సెప్టెంబర్1,ప్రభాతవార్త : ఆపదలో ఉన్నవారికి సిఎం సహాయనిధి పథకం వరంగా మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కె.సుగుణమ్మకి సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.28వేల చెక్కును బాధితులకు ఎమ్మెల్సీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

అంతారం గ్రామంలో : మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన హరీష్ గౌడ్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 34వేల రూపాయలను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శరత్,వార్డు సభ్యులు యాదయ్య,నరసింహ గ్రామస్థులు పాల్గొన్నారు.

చుక్కాపూర్ గ్రామంలో గణనాథుని ఆలయ నిర్మాణం ప్రారంభం

తలకొండపల్లి సెప్టెంబర్1,ప్రభాతవార్త : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చుక్కాపూర్ గ్రామంలో నూతనంగా గణనాథుని మండపాన్ని దాదాపు ఒక లక్ష 50వేల రూపాయలు ఖర్చు చేసి ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి గారు వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు అయినటువంటి ఏమిరెడ్డి భారతమ్మ ,మాధవరెడ్డి జ్ఞాపకార్థంగా నిర్మించిన గణపతి మండపాన్ని ప్రారంభోత్సవం చేశారు.అదే విధంగా గణనాథుని మండప నిర్మాణ కోసం స్థలాన్ని కొనుగోలు చేసి నూకం అనంతరాములు,స్థానిక సర్పంచ్ దాసరి కిష్టమ్మలు కేటాయించారు. భక్తిశ్రద్ధలతో మండపాన్ని ఎంతో చక్కగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కిష్టమ్మ,పాండు రంగారెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు దాసరి యాదయ్య,ఏమిరెడ్డి రంగారెడ్డి,మాకం వీరేశలింగం,మధుసూదన్ రెడ్డి,యువకులు రాకేష్, మధు, నరేష్, రాజేష్, శివ,శశి,మహేష్,మహేందర్ ,మహిళలు,పాల్గొన్నారు.

చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

న్యాయం చేయాలని దీక్ష చేస్తున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

షాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : చందన్‌వెల్లి భూనిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని చందన్‌వెల్లి భూనిర్వాసితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారానికి దీక్ష 33వ రోజుకు చేరింది. ఈసందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ.... 2013భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రజల క్షేమాన్ని కాంక్షించేందుకు తయారు చేసిన చట్టాలను ప్రభుత్వమే తొక్కేయడం భావ్యం కాదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో చందన్‌వెల్లి భూనిర్వాసితులు తదితరులు ఉన్నారు.

మాల్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి: అఖిలపక్షం

యాచారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త మాల్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గురువారం యాచారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్య ంలో సమావేశం నిర్వహించి పలు అంశాలను చర్చించారు. నల్లగొండ, రంగారెడ్డి, పాత మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన గ్రామాలతో గొడకండ్ల, మాల్, వెంకటేశ్వరనగర్ గ్రామాని న్ల మండలంగా ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. వ్యాపారపరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇతర అంశాలలో అభివృద్ధి జరగడం లేదన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయమై ఆలోచించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ అబీబుద్దీన్, సిపిఎం నాయకులు మధుసూదన్‌రెడ్డి, అంజయ్య, బ్రహ్మయ్య, ఆలంపల్లి నర్సింహ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు, కొత్తపల్లి ఉపసర్పంచ్ జగన్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాండ్ కళాకారులకు వృత్తి పరికరాలు అందజేత

శంషాబాద్ సెప్టెంబర్1,ప్రభాతవార్త : బ్యాండ్ కళాకారులు వృత్తి పరికరాలు లేక జీవనోపాధి పొందలేకపోతున్నారని సుల్తాన్‌పల్లి గ్రామ పంచాయతీ సభ్యులు విరాచారి తన స్వంత డబ్బులతో గ్రామంలోని కళాకారులకు బ్యాండ్ సెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వీరాచారి మాట్లాడుతూ...అనేక మంది యువకులు బ్యాండ్ మేళాలు వాయిస్తూ జీవనోపాధి గడుపుతున్నారని గత కొంతకాలంగా బ్యాండ్ మేళాలు చెడిపోవడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేక కొత్తవి కొనలేకపోయారని తెలిపారు.వారి పరిస్థితిని గమనించి తన సొంత డబ్బులతో బ్యాండ్ సెట్ ఇప్పించడం ద్వారా వారికి జీవనోపాధి కల్పించినట్లు అవుతుందని భావించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భీష్మగౌడ్, మహేష్,మధు,యాదయ్య,రాములు,బల్వంత్,పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన పర్నాటి రాములమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందగా మృతురాలి అంత్యక్రియల నిమిత్తం గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచ్ వెంబడి ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, పర్నాటి బాబు, జువ్వ స్వామి పాల్గొన్నారు.

విఆర్ఎల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

-అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు

విఆర్ఎలలు చేస్తున్న సమ్మెకు మద్దుతు పలికిన విఆర్ఎల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బేగరి రాజు

చేవెళ్ళ,సెప్టెంబరు 1, ప్రభాతవార్త : గత 39 రోజులుగా రిలే నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఎల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బేగరి రాజు డిమాండ్ చేశారు. గురువారం చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయం మందు రిలే నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఎలకు అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు మాట్లాడుతూ విఆర్ఎల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామన్నారు. విఆర్ఎ జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వంకు సరికాదన్నారు. విఆర్ఎపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు ఇచ్చిన హామిలను నెరవెర్చాలన్నారు. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వత్తిడి తీసుకువస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్,విఆర్ఎలు శంకర్, సత్తయ్య, బషీర్, అంజనేయులు, బుచ్చయ్య, అశోక్,మహిపాల్, సురీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ కమిషనర్‌గా జ్ఞానేశ్వర్

షాద్‌నగర్, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నూతన మున్సిపల్ కమీషనర్‌గా జ్ఞానేవ్వర్ నియమితుల్యారు. ఇది వరకు పనని చేసిన మున్సిపల్ కమీనర్ జయంత్ కుమార్‌రెడ్డ సుదీర్ఘ సెలవుపై వెళ్లినట్లు సమాచారం. అయితే ఆయన స్థానంలో తుక్కుగూడ మున్సిపల్ కమీషనర్ జ్ఞానేశ్వర్ ఫుల్‌టైం ఇంఛార్జీగా బాధ్యతలను అప్పజెప్పారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం మున్సిపల్ మేనేజర్ నయూమ్ షా ఖాద్రీ ద్వారా జ్ఞానేశ్వర్ ఇంఛార్జీ తీసుకున్నారు. మున్సిపల్ కమీషనర్‌గా ఇది వరకు జయంత్ కుమార్‌రెడ్డి అనతి కాలంలోనే విశిష్ట సేవలను అందించి అందరి మెప్పు పొందారు. మున్సిపాలిటీలో విధుల పరంగా కమీషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి మళ్లీ విధుల్లో చేనేఅవకాశాలు తక్కువేనని తెలుస్తుంది ఆయన ఇష్టపూర్వకంగా సుదీర్ఘ సెలువుపై వెళ్లినట్లు సమాచారం. ఆయన తిరిగి విధుల్లో చేరవచ్చు,చేరకపోవచ్చు. నూతన కమీషనర్ జ్ఞానేశ్వర్‌ను స్థానిక సిబ్బంది స్వాగతం పలికారు.

నూతన కమీషనర్‌కు స్వాగతం పలుకుతున్న మున్సిపల్ సిబ్బంది.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

యాచారం మండలంలో

యాచారం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గడ్డమల్లయ్యగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి జిల్లా కోశాధికారి పి. జగన్నాథ్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని, భిక్ష కాదన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులకు పెన్షన్ విధానం ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల పాటు ఉద్యోగంలో కొనసాగుతూ సేవలందిస్తున్న రాష్ట్రంలోని 1,22,000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మాత్రం పెన్షన్ విధానం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసినటువంటి ఢిల్లీ, కేరళ, రాజస్థాన్, పంజాబ్ వంటి అనేక రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

గడ్డమల్లయ్యగూడలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వెంకటేష్, అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేవెళ్ళ మండలంలో

చేవెళ్ళ,సెప్టెంబరు 1, ప్రభాతవార్త : సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కోశాధికారి సురదీర్ డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానంను అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక భద్రత కల్పించాలన్నారు. సిపిఎస్ విధానం వలన ప్రతి ఉద్యోగి తన నెలసరి జీతం నుండి పది శాతం పెన్షన్ గురించి పిఆర్ఎఎన్ ఖాతా యందు జమ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి రిటైర్ అయ్యేనాటికి అయనకున్న జీతంలో సగం ప్రతి నెల పెన్షన్‌గా ఉంటుందన్నార. సిపిఎస్ విధానం ఉమ్మడి రాష్ట్రంలో2004 సెప్టెంబర్ 1వ తేది నుండి అమలులోకి వచ్చిందన్నారు. 1980 పెన్షన్ నియమాలకి విరుద్ధంగా అమలులోకి తీసుకోచ్చారని, ఈ విధానం వలన జిపిఎఫ్ ఖాతాల సదుపాయం, కమ్యుటేషన్ సదుపాయం కోల్పోయి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక భద్రత లేకండా పోయిందన్నారు.సిపిఎసన అమలులోకి రాకముందే నోటిషికేషన్, వ్రాత పరీక్షలు రాసి 2005 డిసెంబర్‌లో నియామకాలు జరిగినటువంటి 2003 డీస్సీ ఉపాధ్యాయుల అమనుషంగా మారిందన్నారు. వారిని వెంటనే పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

మొయినాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : స్వామినాథన్ సిపార్సు మేరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, 57 ఏళ్లు పై బడిన రైతులకు 10వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని, పంటలకు భీమా పథకం వర్తింప చేయాలి, పంట రుణాలు ఒకేసారి లక్ష రూపాయలు మాఫీ చేయాలి, వీఆర్ఏల న్యాయమైన డిమాండ్‌ను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్న నిర్వహించి తహశీల్దార్ అశోక్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో రైతుల బ్రతుకులు అదోగతి పాలయిందని అన్నారు. ఇతర రాష్ట్రాల రైతులకు ఆర్థిక సహాయం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో మాత్రం రైతుల బ్రతుకులతో ఆడుకుంటున్నారన్నారు, రాష్ట్రంలో డా.స్వామినాథన్ సిపార్సు చేసినట్లుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అదేవిధంగా 57 సంవత్సరాలు నిండిన రైతులకు 10వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని కేంద్రం తీసుకోచ్చిన విద్యూత్ చట్టాలను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు, అనంతరం వీఆర్ఏలు 39 వ రోజుల నుండి

చేస్తున్న నిరవధిక దీక్షకు మద్దుతు తెలిపి, విఆర్ఏల న్యాయమైన డిమాండ్‌ల నువెంటనే పరిష్కరించాలని అన్నారు, అవసరమైతే వీఆర్ఏల కోసం వారితో కలిసి ఉద్యమించడానికైనా రాష్ట్ర రైతు సంఘం సిద్దంగా ఉందన్నారు, వీఆర్ఏల దీక్షాశిబిరంలో కూర్చోని వారికి మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సుదాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, ఎండీ జలీల్, మోహన్ రెడ్డి, పాల్గొన్నారు,

ప్రజల్లో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలి

-చేగూరు గణేష్ పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి

నందిగామ సెప్టెంబర్1,ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలు,శాంతి సౌభ్రాతృత్వం పెంపొందించేలా వెడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు.వినాయక చవితి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో హనుమాన్ సాయి యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నాలను తోలిగించే విఘ్నావినాయకుడు ప్రజలందరికి మంచి జరిగేలా ఆశీర్వదించాలని వినాయకుడిని కోరుకున్నారు.కరోనా మహమ్మారి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించి కొవిడ్ నిబంధనలను పాటించాలని సూచించారు. వినాయక చవితి పర్వదిన సందర్భంగా మండల ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ పూజల్లో వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్,పబ్బె రవి తేజ,అన్నారం సాలెషా,ఎం.శ్రీనివాస్ గౌడ్,ఎం.నిరంజన్ గౌడ్,మాజీ వార్డు మెంబర్ ఎం.యాదగిరి గౌడ్,నరసింహ గౌడ్,శేఖర్ గౌడ్,పవన,రాజేష్ గౌడ్,శివ, వెంకటస్వామి, ఎం. ప్రవీణ్ గౌడ్,నరేష్,తేజ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చేగూరులో వినాయకుని పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి తదితరులు

జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

అసైన్డ్‌భూమి సమితి జిల్లా కమిటీని ఎనుకున్న దృశ్యం

మొయినాబాద్ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : లసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థాయి కమీటిని నియమించడం జరిగింది, గురువారం హిమాయత్ గ్రామ చౌరస్తాలో అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర నాయకులు ఉప్పరి శ్రీనివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి రంగారెడ్డి జిల్లా అసైన్డ్ భూమి సమితి అధ్యక్షునిగా ముదిగోండ మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షున

కోకట్ కాగ్నానదిలోనే వినాయక నిమజ్జనం

- వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

-ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు

సమావేశంలో మాట్లాడుతున్న ఉత్సవ సమితి ప్రతినిధులు.

తాండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : యాలాల మండలం కోకట్ కాగ్నానదిలోనే వినాయక నిమజ్జనం చేయాలని హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు పేర్కొన్నారు. వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో కోకట్ కాగ్నా నదిలోనే నిమజ్జన వేడుకలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగ్న నది వద్ద నిమజ్జనానికి సబంధించి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్, ఫైర్ శాఖల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందకు ప్రతి ఒక్కరు సహకరించాలని సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పూజారి పాండు, బోయరాజు, వెంకన్నగౌడ్, రాము, అశోక్ ఉన్నారు.

లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్‌లు అందజేత

పెన్షన్ ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న సర్పంచ్

బషీరాబాద్,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త: బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారంనాడు అర్హులైన వారికి పెన్షన్ ప్రొసిడింగ్స్‌లను స్థానిక సర్పంచ్ సీమ సుల్తానా అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..84 మంది లబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను అందించామన్నారు. తెరాస ప్రభుత్వంలో 57 ఏళ్లవారికి పెన్షన్ ఇవ్వడం తెరాస ప్రభుత్వ గొప్పతనం అని కొనియాడారు.ప్రజల క్షేమం కోరుతూ ప్రజలకు పథకాలు అందిస్తున్న కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సిములు గౌడ్,వార్డు సభ్యుడు వినోద్,తెరాస నాయకులు బిచ్చిరెడ్డి,ఖలీల్,లబ్దిదారులు బి.నారాయణ రావు,సిద్రామ్,వడ్ల అయ్యప్ప,జోగి బాలగంగు తదితరులు ఉన్నారు.

నీళ్లపల్లి,కుప్పన్ కోట్ గ్రామంలో

బషీరాబాద్ మండల పరిధిలోని నీళ్లపల్లి,కుప్పన్ కోట్ గ్రామాల అర్హులైన వారికి ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్‌లను నీళ్ళపల్లి సర్పంచ్ సువర్ణ ముకుందు,కుప్పన్ కోట్ సర్పంచ్ పద్మ చందర్ అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వృద్దులకు,వితంతువులకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ మంజూరు చేయటం చాలా సంతోషకరం అన్నారు.చాలా కాలంగా ఎదురు చూస్తున్న వృద్ధాప్య పెన్షన్,వితంతు పెన్షన్,వికలాంగుల పెన్షన్ ప్రొసీడింగ్స్ మరియు స్మార్ట్ కార్డులు అందుకున్న లబ్దిదారుల కళ్ళల్లో ఆనందాలు కనిపించాయన్నారు.

విఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

-నిరవధిక సమ్మెకు పీఆర్‌టీయూ సంఘం మద్దతు

తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొన్న పీఆర్టీయూ సంఘం నాయకులు

కొడంగల్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త

వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పీఆర్టీయూ సంఘం నాయకులు అబ్దుల్‌హక్, మహేందర్‌సింగ్‌లు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మే గురువారం 39వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా పీఆర్టీయూ సంఘం నాయకులు వీఆర్ఏల సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వీఆర్ఏల పేస్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే అర్హత గల వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించారు,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా కోకన్వీనర్ టీ.గోపాల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.అంతకుముందు వీఆర్‌లు ర్యాలీగా బయలు దేరి స్థానిక వడ్డర్‌గల్లీలో ప్రతిష్టించిన వినాయకుడికి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా సీఎంకు మంచి మనస్సును ప్రసాదించాలని వినతిపత్రం అందజేశారు.అలాగే వీఆర్‌ల సమ్మెకు టీఎస్‌యూటీఎఫ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప సంఘీభావం తెలిపారు.

విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు పంపిణీ

షాద్‌నగర్, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా అందజేసే యూనిఫాంలను షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ శాంతమ్మ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శాంతమ్మ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని సమానంగా చూస్తూ అందరికీ సమానమైన విద్య అందేవిధంగా ఈ యూనిఫాంలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు బాలరాజుగౌడ్, సుధాకర్, సరోజనమ్మ, రజిత, సీనియర్ నాయకుడు సుధీర్, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన యూనిఫాంలను అందుకున్న విద్యార్థులు

నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

తహశీల్దార్ కు మెమోరండం అందిస్తున్న ఉపాధ్యాయులు

సిపిఎస్ విధానంపై నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం బాధ్యులు

బషీరాబాద్ మండలంలో

బషీరాబాద్,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త: సిపియస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బషీరాబాద్ మండల పిఆర్‌టియు టిఎస్ సంఘం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం నాడు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.మండల కేంద్రంలోని యంఆర్‌సి కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్ వెంకటస్వామికి మెమోరండం అందించారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మండలంలోని 63 పాఠశాలల్లో గల 245 మంది ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేస్తున్నామన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలుగచేస్తున్నందున ఇట్టి విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియు టిఎస్ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి,గౌరవ అధ్యక్షులు రవికాంత్,ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,ఉపాధ్యాయులు మహేష్ కుమార్,సాజిదా బేగం, బిక్షపతి,రవికుమార్,మౌలానా,భీమప్ప,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో

తాండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : సిపిఎస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబరు 1, పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ బుధవారం తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని యాలాల, తాండూరు మండలాలలో ఉపాధ్యాయులు తమ విధులకు హాజరై పాఠశాలలోనే నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పిఆర్‌టియు యాలాల మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోవిందమ్మకు వినతిపత్రం అందజేశారు. అదేవిదంగా తాండూరు మండల పరిధిలోని కరణ్‌కోట్ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

కొడంగల్‌లో

కొడంగల్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త : ఉమ్మడి రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 అనంతరం నియామకమైన ఉద్యోగ,ఉపద్యాయుల సామాజిక భద్రతకు శాపంగా మారిన కంట్రీబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప డిమాండ్ చేశారు.ఈ మేరకు కొడంగల్,రావులపల్లి,ఇందనూర్,అంగడిరైచూర్,ఇందనూర్,రుద్రారం తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైయ్యారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల నాయకులు బందెప్ప,అశోక్,శ్రీనివాస్,అంజునాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా ఉపాద్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ కమిటీ పిలుపు మేరకు జాక్టో అధ్వర్యంలో ఎస్టీయూ రాష్ట్ర బాధ్యులు వేణుగోపాల్ అధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే డిమాండ్‌తో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీయూ నాయకులు ఎండీ.షఫీ, అంజిలయ్య, రామక్రిష్ణ, భాస్కర్, నర్సిములు,రాజ్‌కుమార్,అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అధ్వర్యంలో ...

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తు పీఆర్టీయూ అధ్వర్యంలో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.పీఆర్టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలతో స్థానిక తహశీల్దార్ బుచ్చయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం నాయకులు అబ్దుల్‌హాక్, మహేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చౌల్ట్రీ నిర్వాహకులకు ఊరట

-హైకోర్టు ఉత్తర్వులతో తురుచుకున్న దుకాణాలు

తాండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : తాండూరు పట్టణంలోని స్టేషన్ హనుమాన్ దేవాలయానికి సంబంధించి హనుమాన్ చౌల్ట్రీ నిర్వాహకు ఊరట లబించింది. హైకోర్టు ఉత్తర్వులతో సమూదాయంలోని దుకాణాలు మళ్లీ తెరుచుకున్నాయి. గత నలె 18న దేవాదాయ శాఖ అధికారుల బృదం హనుమాన్ చౌల్ట్రీకి సబందించిన సమూదాయంలో నిబంధనలకు విరుద్దంగా దుకాణాలను కొనసాగిస్తున్నారని సమూదాయంలోని 12 దుకాణాలతో పాటు పైభాగంలో ఉన్న 9గదులను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం తాండూరులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై సముదాయంలో అద్దెకు ఉంటున్న 1, 3, 6, 8, 9, 11 దుకాణదారులు, పైభాగంలో ఉన్న గదులకు సంబందించిన నిర్వాహకులు హైకోర్టును ఆశ్రయించారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. చట్ట విరుద్దంగా దుకాణాలను సీజ్ చేశారంటూ కోర్టులో ఫిటిషన్ దాఖలు చేశారు. దుకాణదారుల తరపున న్యాయవాది వాదనలు వినిపించడంతో స్పందించిన హైకోర్టు వెంటనే సీజ్ చేసిన దుకాణాలను తెరిపించాలని, బకాయిలు ఉంటే చర్చించుకోవాలని అధికారులను ఆదేశించింది. అద్దె బకాయిలపై నోటీసులు అందించి వసూలుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు గురువారం స్టేషన్ హనుమాన్ దేవాలయ ఈఓ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సీజ్ చేసిన దుకాణాలను తెలిపించారు. అద్దె

సీజ్ చేసిన దుకానాలను తెరుస్తున్న అధికారులు.

బకాయిలు చెల్లించాలంటూ నోటీసులు అందజేశారు. మరోవైపు హనుమాన్ చౌల్ట్రీ నిర్వాహకుల తరుపున టీఆర్ఎస్ నాయకులు బిర్కడ్ రఘు మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు కావాలనే అధికారులను తప్పుదోవ పట్టించి దుకాణాలను సీజ్ చేయించారని ఆరోపించారు. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఎవరు ఎన్న అడ్డంకులు సృష్టించినా చివరకు అద్దెదారులకు న్యాయం జరిగిందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం సంక్షేమానికి నిలయం

-ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : దేవంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని ఎంపీ రంజీత్‌రెడ్డి అన్నారు గురువారం మర్పల్లి మండల కేంద్రంలో నూతన పెన్షన్ మంజూరి పత్రాలను అందజేశారు ప్రతి కుటుంభానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు మర్పల్లి బస్టాండ్ నిర్మాణానికి నిదులు మంజూరికి కృషిచేస్తామన్నారు గ్రామాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు జరుతున్నాని తెలిపారు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ మర్పల్లి మండలానికి 1471 నూతన పిన్షన్ మంజూరి జరిగా యాన్నారు 57 సంవత్సరాలునిండి దరఖస్తు చేసుకున్న వారందరికి మంజూరి చేస్తామనిరాని వారందరికి మంజూరి చేస్తామన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎదో ఒక్కటి ప్రతి కుటుంభానికి అదుతుందన్నారు పెన్షన్ దారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈసమావేశాంలో జడ్‌పిటీసీ మదుకర్ ఉపాద్యక్షులు మెహన్‌రెడ్డి రైతు సంఘం అద్యక్షులు నాయజ్‌గౌడ్ నాయకులు మదుకర్ శ్రీకాంత్‌రెడ్డి శ్రీనివాస్ అశోక్ పలు గ్రామాల సర్పంచ్‌లు నాయకులు పలు గ్రామాల పెన్షన్ దారులు పాల్గోన్నారు

పెన్షన్‌దారులకు మంజూరి పత్రాలను అందజేస్తున్న ఎంపీ రంజీత్‌రెడ్డి ,ఎమ్మెల్యే ఆనంద్

సమావేశానికి హాజరైన పెన్షన్‌దారులు

నేడు మండల సర్వసభ్య సమావేశం

బొంరాస్‌పేట్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త

బొంరాస్‌పేట్ మండల సర్వసభ్య సమావేశం శు క్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పాండు తెలిపారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు శుక్రవారం ఉదయం 11ః30 గంటలకు ఎంపీపీ హేమీభాయి అద్యక్షతన నిర్వహించే సమావేశానికి మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని కోరారు.అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖల ప్రగతి నివేదికలతో విధిగా హాజరుకావాలని సూచించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ నిఖిల

పంజాబ్ బ్యాంకును ప్రారంభిస్తున్న కలెక్టర్ నిఖిల

వికారాబాద్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త ః ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని పంజాబ్ నేషనల్ భ్యాంకు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి సారిగా వికారాబాద్, తాండూరు పట్టణాలలో రెండు పంజాబ్ నేషనల్ బ్యాంకులను స్థాపించడం శుభ పరిణామని అన్నారు. ఖాతాదారులతో సమావేశం నిర్వహించి బ్యాంకు లావాదేవీలు ఎక్కువ జరిగేలా చూడటంతో పాటు ఖాతాదారులకు సైతం లబ్ది జరిగేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రాంబాబు, పంజాబ్ బ్యాంక్ జోనల్ మేనేజర్ మక్సూద్‌అలీ, సర్కిల్ మేనేజర్ ఎన్.వి.ఎస్.ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి బుస్స చంద్రయ్య

కొడంగల్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త

గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షనమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన గురువారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు పంచాయతీ సిబ్బందికి పీఆర్సీ తరహా జీఓనెంబర్ 60 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన వివిధ క్యాటగిరీల వారిగా రూ.15000,రూ.19,000,రూ.22,000లుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే జీఓ నెం,51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.గ్రామపంచాయతీల సిబ్బందికి పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు వివిధ డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,సంఘం నాయకులు సాయిలు,శంకర్ రాములు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు

వినాయకుడి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి.

చౌడపూర్ గాంధీ చౌరస్తాలో

వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తాండూరులో

తాండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త: తాండూరులో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఆట్టహసంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తాండూరు పట్టణంలోని వివిద వార్డులలో ఏర్పాటు చేసిన మండపాలలో మహ గణపయ్య కొలువుదీరాడు. మండపాల నిర్వాహకులు, వినాయక ఉత్సవ సమితి సభ్యులు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఏకదంత వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. మండపాల వద్ద భక్తి గీతాలను పెట్టుకుని వినాయక చవితి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పట్టణంలోని వినాయక చౌక్, నగరేశ్వరటేంపుల్, గాంధీచౌక్, భద్రేశ్వరచౌక్, పాత తాండూరు, బస్వణ్ణకట్ట, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో భారీ ఏర్పాట్లతో వినాయకులను ప్రతిష్టించారు. ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని గణపయ్యలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి పలు మండపాల్లో ఏర్పాటు చేసిన గణపయ్యలను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. పట్టణంలోని భద్రేశ్వరచౌక్‌లో భద్రేశ్వర వినాయక ఉత్సవసమితి సభ్యులు ప్రతిష్టించిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాంపేట్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో కొలువుదీరిన గణపయ్యలకు కూడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతు గణేష్ ఉత్సవాలను పట్టణ ప్రజలు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని సూచించారు. కులమతాలకతీతంగా ఉత్సవ వేడుకలను జరుపుకోవాలన్నారు.

చౌడపూర్ మండలంలో

చౌడపూర్ సెప్టెంబర్1,ప్రభాతవార్త : వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి గణేష్ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు, భక్తులు ఉత్సాహంగా వాడవాడల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలోని గాంధీ చౌక్-గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగురంగుల కాంతులతో, ఆకర్షణీయమైన మండపాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వినయ్,శ్రీకాంత్,రాజేష్,నరేష్,సంపత్,హరీష్,భరత్,శివ ప్రసాద్,అభి,రాకేష్,రామకృష్ణ,బందయ్య,శరత్,పాల్గొన్నారు.

కొండగల్‌లో

కొడంగల్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త : సకల విజ్ఞాలను తొలగిస్తు సుఖ సంతోషాలతో పాటు అష్టఐశ్వార్యాలను కలిగించాలని కోరుతు భక్తులు వినాయకుల ప్రతిష్టాపనతో ప్రత్యేక పూజలు చేశారు.బుధవారం వినాయక చౌవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు వాడవాడల్లో గణనాథులను ఏర్పాటు చేశారు.ప్రత్యేకంగా అలంకరించిన మంటపాల్లో వివిధ వినాయక ఉత్సహ కమిటీల అద్వర్యంలో గణనాథుల ప్రతిష్టాపనతో ప్రత్యేక పూజలు చేస్తు భక్తిశ్రద్దలతో భజన కార్యక్రమాలు చేపట్టారు.కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా,వినాయక చౌరస్తా,వడ్డర్‌గల్లీ,లాహోటి కాలనీ, శాంతినగర్,కార్గిల్‌కాలనీ,ఇ ంద్రనగర్,కలాల్‌వాడీ,కేశవస్వామి ఆలయం,తెలంగ్‌వాడీ,బసవణ్ణ కట్ట,బాలాజీనగర్,బాకారం వీధి,ఆర్యనగర్,జులైవాడ,గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో వినాయకుల విగ్రహాలు కొలువుదీరాయి.మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయకులను ఘనంగా మంటపాల్లో ప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా గణనాధులకు మొదటిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో దాదాపు 150కి పైగా విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్టించిన గణనాథులకు 9 రోజుల పాటు ప్రతిరోజు ఉదయం,సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తు నిమజ్జనానికి సిద్ధం చేస్తారు.

హస్నాబాద్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న సర్పంచ్ తదితరులు

నవీన ఆదర్శలో గణనాథుడికి పూజలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు

దీంతో గ్రామాల్లో ఆటాపాటలు,భజన కార్యక్రమాలతో పండుగ సందడి నెలకొంది.వినాయక ఉత్సహ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

కొడంగల్ మండల పరిధిలో ...

వినాయక ఉత్సవాల్లో భాగంగా మండలంలోని హస్నాబాద్, పర్సాపూర్, రావులపల్లి, పెద్దనందిగామ, చిన్న నందిగామ, ఊడిమేశ్వరం, అప్పాయిపల్లి, అంగడిరాయిచూర్, టేకుల్‌కోడ్, రుద్రారం, అన్నారం, నాగారం, చిట్లపల్లి, గుండ్లకుంట, హుస్సేన్‌పూర్ తదితర గ్రామాల్లో ప్రజలు వినాయకులను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తు భజన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు.వినాయక ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.